A 00021



ANDHRA STATE LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

FRIDAY, the 8th JULY 1955

VOLUME II—No. 1

PRINTED BY
THE SUPERINTENDENT, ANDHRA GOVERNMENT PRESS
KURNOOL
1955

PRICE 6 *annas*

CONTENTS.

ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Friday, the 8th July 1955.

The House met in the Assembly Chamber, Kurnool, at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

QUESTIONS AND ANSWERS.

Starred Questions.

District Veterinary and Assistant Touring Veterinary Officers in the State.

29—*114Q—SRI S. VEMAYYA: Will the Hon. the Chief Minister be pleased to state—

(*a*) (1) the number of District Veterinary Officers and (2) Assistant Touring Veterinary Officers in the State now; and

(*b*) the number of Harijans out of them in clauses (1) and (2) now ?

THE HON. SRI B. GOPALA REDDI:—

(*a*) (1) 12

(2) 26

(*b*) Nil.

SRI S. VEMAYYA:—హరిజనులు జిల్లా పశువుల డాక్టర్లుగా గాని, అసిస్టెంటు పశువుల డాక్టర్లుగా గాని లేరని ముఖ్యమంత్రిగారు సెల విచ్చారు. కనీసము ఇక ముందు అయినా హరిజనులను వేసుకోడానికి ఏమైనా ప్రయత్నిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI:—ఈ ప్రశ్న గవర్నమెంటును అడిగేదానికి ముందు హరిజనులు వెటర్నరీ కోర్సుల్లో చేరి బాగాచదవాలని గౌరవనీయులైన సభ్యులు వారికి ఉద్బోధన చేస్తే బాగుంటుంది.

Nandikonda Project.

30—*5Q—SRI S. VEMAYYA:— Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) Whether the Nandikonda Project has been included in the First Five-Year Plan ;

[8th July 1955

(b) if so, the height of the dam;

(c) the number of stages in which it would be carried on; and

(d) when the work will be commenced?

THE HON. SRI N. SANJEEVA REDDI:—(a) The approval of the Planning Commission to the inclusion of the Project in the First Five-Year Plan is awaited.

(b) Full Plan plus 590.
1st Phase plus 525.

(c) Two stages.

(d) Work will be commenced soon after the approval of the Planning Commission is received and administrative sanction to the project is accorded.

SRI S. VEMAYYA:—ఈ రెండవ స్టేజిలో ప్రతి ఒక్క స్టేజికి క్లుప్తంగా వివరాలు దయచేసి చెబుతారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—Administrative sanction వచ్చిన తరువాత ఈ డిటైల్సు అన్నీ చూపిస్తూ pamphlets కూడా పంచిపెట్టినాము. అది మరచిపోయారో లేక తెచ్చుకోలేదోగాని అంతకంటే ఎక్కువ డిటైల్సు నాదగ్గరలేవు.

SRI C. SUBBARAYUDU:—ఈ సందికొండ దగ్గర మనకు వుండేటటువంటి నీటి భాగంలో 303 యూనిట్లు ఉపయోగించాలని అనుకొన్నారు. ఈ 303 యూనిట్లు ఉపయోగించేటప్పుడు ఎగువ ప్రాంతాల యొక్క అవసరాలను గుర్తిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— మీకు కావలసిన వివరాలు ఒక పాంప్లెట్‌లో పొందుపరచి పోయినసారి పంచిపెట్టాము. ఎక్కువగా నేను వివరాలకి commit కాదలచ లేదు. Commit అవుతే తప్పు అవుతుంది.

Leasing out of Lanka Lands to Field Labour Co-operative Societies.

31—*50Q—SRI S. VEMAYYA:— Will the Hon. the Minister for Revenue be pleased to state whether there are proposals with the Government to lease out lanka lands to Field Labour Co-operative Societies during the current year?

8th July 1955]

THE HON. SRI K. CHANDRAMOULI:—The Government have recently issued general orders that where Co-operative Societies of eligible communities or of landless persons of other communities are forthcoming, the lanka lands may be leased without auction to such Societies and that where such Co-operative Societies are not forthcoming, the lankas may be sold in public auction. Lankas will, therefore, be leased out to the Field Labour Co-operative Societies also during the current year, in accordance with these orders.

Eligible communities వారు భూములులేనివారు లంకభూముల సాగుకు సొసైటీలు ఏర్పాటు చేసుకుంటే వాటికి భూములు ఇవ్వడానికి ఇదివరకే ఆర్డర్లు ఇవ్వబడ్డాయి. ఈ సంవత్సరముకూడా అదే విధంగా జరుపబడుతుంది.

SRI S. VEMAYYA:—ఈ సొసైటీలు వున్నప్పటికిన్ని వాటికి ఇవ్వకుండా వేలమువేసి ఎక్కువ డబ్బు రాబట్టే ప్రయత్నము సొసైటీలకు ప్రతిబంధకంగా వున్నది కాబట్టి వేలము పూర్తిగా మానివేయాలి. ఈ ఫీల్డు లేబరు కో-ఆపరేటివు సొసైటీలు ఉన్న చోట్ల వాటికి భూములు ఇచ్చే దానికి ప్రత్యేకమైన వుత్తర్వులు పంపుతారా?

THE HON. SRI K. CHANDRAMOULI:—సరిగా పని చేయని సొసైటీలుకూడా వున్నాయి. అటువంటివాటికి ఇవ్వడానికి వీల్లేదు.

SRI G. NAGESWARA RAO:—అధ్యక్షా, ఎలిజిబుల్ కమ్యూనిటీస్ సొసైటీలను ఏర్పాటు చేసుకుంటే ఇస్తామంటున్నారు. అయితే యీ సొసైటీలలో 100 కి 90 సొసైటీలు లేబరు సొసైటీలు, హరిజనులచేత నింపబడివున్నవి. వెనుకబడిన తరగతులకుకూడా ఈ సొసైటీలు కొన్ని వున్నాయి. వారే ఈ లంక భూములు కావాలని చాలా కాలమునుంచి ఆందోళనచేస్తున్నారు. అలాంటప్పుడు ప్రభుత్వానికి నష్టములేని పద్ధతిక్రింద రూ 25 లు, ధర కట్టి వారికి లీజుకు ఇచ్చేపద్ధతి ప్రభుత్వము ఆలోచిస్తుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:—లీజుకు యిస్తామని చెప్పి ఇదివరకు చెప్పినాను. దానిని గురించి ఎక్కువ ఏమీ చెప్పను.

SRI S. VEMAYYA:—పనిచేయనటువంటి సొసైటీలకు యివ్వడానికి వీల్లేదని మంత్రిగారు చెప్పారు. అటువంటివి వున్నాయా? అట్లా వున్నట్లయితే వాటిని లిక్విడేట్ చేయడము అనే విషయం కో-ఆపరేటివు

[8th July 1955

డిపార్టుమెంటువారు చూసుకొంటారు. ఈ సొసైటీలకు భూములు ఇచ్చే విషయంలో ఇంకేమైనా ప్రతిబంధకాలు కలిగాయా?

THE HON. SRI K. CHANDRAMOULI :—పనిచేయని వాటికి భూములు ఇవ్వబడవు.

SRI P. RAJAGOPALA NAIDU :— ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎవరైనా పెట్టుకుంటే వారికి భూములు ఇస్తున్నారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—పేదవారికి భూమి ఇవ్వబడుతుంది.

SRI B. SANKARAIAH :— పనిచేయనటువంటి సొసైటీల విషయములో కాదు. పని చేసే సొసైటీలకు యికమీదట అయినా భూములు ఇస్తారా అని అడుగుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :—చాలా చోట్ల ఇస్తు . కాని అన్నిచోట్ల ఇవ్వడానికి వీలుండదు.

SRI S. NARAYANAPPA :— లంక భూములకు ఈ పద్ధతి అన్వయమౌతుందని సెలవిచ్చారు. మిగతా ప్రాంతాలలో వున్నటువంటి భూములనుకూడా ఈ లేబరు ఫీల్డు కో-ఆపరేటివు సొసైటీలకు సెటాయించి సాగుబడిలోకి తీసుకొనివచ్చే ప్రయత్నాలు ప్రభుత్వమువారు ఏమైనా చేస్తారా

THE H[illegible] SRI K. CHANDRAMOULI :—ఈ ప్రశ్న లంక భూములకు సంబంధించింది.

SRI A. VENKATARAMA RAJU :— మూడు సంవత్సరముల సగటు శిస్తు చెల్లింపుకు అంగీకరిస్తే సొసైటీలకు భూముల ఇవ్వడమనేది ప్రభుత్వమువారు యిప్పుడు అవలంభిస్తున్న విధానము. అయితే యిదివరకు ఉన్నటువంటి ధరలకు ఇప్పటి ధరలకు తేడా ఉన్నందువల్ల వెనుకటి ధరలలో పాడినటువంటి మూడు సంవత్సరముల యావరేజి శిస్తు ఇప్పుడు చెల్లించుట కష్టము. కాబట్టి ఆ శిస్తు rate ను నిర్ణయించే విషయం పునరాలోచిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇప్పుడు ఇవ్వవలసినటువంటి బకాయిలు ఏమైనా వుంటే వాటిని కట్టితే తరువాత ఆ విషయమును ఆలోచిస్తాము.

SRI P. VENKATASUBBAYYA :—ఈ ఫీల్డు లేబరు కో-ఆపరేటివు సొసైటీలకు భూములు లీజుకు యివ్వాలని వాటిద్వారా సాగు చేయించాలని వుద్దేశ్యము వున్నప్పుడు, కొన్ని అర్హతలు కలిగినటువంటి వారి

8th July 1955]

చేత ఏర్పరుపబడినటువంటి సంఘాలకు మాత్రమే ఇస్తామని, తక్కిన వాటికి యివ్వము అని చెప్పడముచేత ప్రభుత్వవిధానానికి భంగము కలిగినట్లు కాదా ?

THE HON. SRI K. CHANDRAMOULI:—పని చేయని సొసైటీలకు యివ్వాలని గౌరవనీయులైన సభ్యులయొక్క అభిప్రాయముకాదని నేను అనుకొంటున్నాను.

Provincialization of Hospitals.

32—*89-E Q—SRI S. VEMAYYA:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the number of Hospitals provincialized for the year ending 1954; and

(b) whether every taluk headquarters hospital is provincialized or not?

THE HON. SRI K. VENKATA RAO:— (a) The number of hospitals provincialized for the year ending 1954 are three. They are (1) Local Fund Hospital, Razole, East Godavari district: (2) Local Fund Dispensary, Punganur, Chittoor district and (3) Local Fund Dispensary, Addateegala, East Godavari district.

(b) The answer is in the negative.

SRI S. VEMAYYA:— ప్రభుత్వమువారు కనీసము ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్సులో అయినా, అందులో ముఖ్యంగా జనాభా ఎక్కువగా వున్నటువంటి తాలూకాల ఆసుపత్రులనైనా provincialize చేయడానికి వీలుంటుందా ?

THE HON. SRI K. VENKATA RAO:— మన రాష్ట్రంలో 102 తాలూకా హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రులు ఉన్నాయి. ఇప్పటికి 66 గవర్నమెంటువారు తీసుకున్నారు. మిగిలిన 36 కూడా తీసుకోడానికి ప్రయత్నము జరుగుతోంది. ప్రతీదోదు కొన్ని తప్పకుండా తీసుకుంటాము.

SRI G. NAGESWARA RAO:—రాజోలు ఆస్పత్రిని provincialize చేసి సంవత్సరము అయింది. అక్కడ ప్రజలు చాలాకాలమునుండి ఆ ఆస్పత్రిలో లేడీ డాక్టరు కావాలని ఆందోళన చేస్తున్నారు కాని, ప్రభుత్వమువారు వేయలేదు. అచ్చటి equipment, మంచాలుకూడా సరి అయిన స్థితిలో లేవు. ప్రభుత్వమువారు దానిని గురించి ఏమైనా ఆలోచిస్తారా ?

MR. SPEAKER :— A separate question may be put.

SRI S. VEMAYYA :—ఇంతవరకు ప్రభుత్వము క్రింద నడుస్తున్న taluk headquarters hospitals కొన్ని జిల్లా బోర్డుల క్రిందను మార్చారు. అటువంటి వాటికి ముందు priority, ఇస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— అలా జరిగి వుంటుంది అని అనుకోను. అలా జరిగివున్నట్లు మా దృష్టిలోకి వస్తే ఆలోచించడానికి మాకు అభ్యంతరములేదు.

SRI P. KODANDARAMAYYA :—ఏజన్సీలో వున్నటువంటి వాటిని తీసుకోడానికి ప్రభుత్వము ఏమైనా ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI K. VENKATA RAO :— ఏజన్సీ, బయలు ప్రదేశము అనేటటువంటి విచక్షణ ఏమీలేదు.

SRI L. LAKSHMANA DAS :— అధ్యక్షా ! ఇంకా 36 హాస్పటల్సును గవర్నమెంటు తీసుకోలేదు అన్నారు. కనీసము ఈ తీసుకోవడములో ఆలస్యం చేయకుండా ప్రతి తాలూకాలో కూడా వైద్య సౌకర్యము ప్రభుత్వము కల్పిస్తుందా ?

THE HON. SRI K. VENKATA RAO :— గౌరవ సభ్యులు చేసిన సూచన ప్రకారము ఆదాయము బాగా ఎదిగితే తప్పకుండా వాటిని తీసుకోడానికి ఏమీ అభ్యంతరము లేదు.

SRI S. NARAYANAPPA :— ఈ వైద్య సౌకర్యము విషయములో, తాలూకాలో వున్నటువంటి headquarters hospitals మాత్రమే ఈ ప్రభుత్వము తీసుకొనే పథకము వేశామని చెప్పారు, కొన్ని తీసుకున్నారు, న్ని తీసుకోబోతున్నామని మంత్రిగారు చెప్పారు. అయితే కొన్ని తాలూకాల్లో independent sub-taluks కూడా వున్నవి. అక్కడ వున్నటువంటి ఆస్పత్రులు ఈ జాబితాక్రింద తీసుకుంటారా ? ఎంత కాలములో తీసుకొని వైద్య సౌకర్యము ఏర్పాటు చేస్తారు ?

THE HON. SRI K. VENKATA RAO :— తాలూకా లన్నీ పూర్తిఅయినాక సబ్ తాలూకాలు, తరువాత ఫిర్కాలు, ఆ తరువాత గ్రామాలు తీసుకుంటాము.

SRI P. VENKATASUBBAYYA :— తాలూకాలలో వుండే 36 ఆస్పత్రులను ఇంకా provincialize చేయలేదని, వాటిని చేయబోతున్నామనీ చెప్పారు. అయితే వెనుకబడిన ప్రాంతాల్లో వున్నటువంటి ఆస్పత్రులను ప్రత్యేకంగా ముందు provincialize చేసి తక్కినవాటిని తరువాత చేస్తారా ?

8th July 1955]

THE HON. SRI K. VENKATA RAO:— వెనుకబడిన ప్రాంతాలు అని, ముందువున్న ప్రాంతాలు అని కాక జనాభా చాలా ఎక్కువగా వున్నవాటిని ముందు తీసుకుంటాము.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా! ఇంకా కొన్ని ఆస్పత్రులు provincialize చేయలేదని చెప్పారు. వాటికి గవర్నమెంటు ఏమైనా సబ్సిడీలు ఇచ్చి నడుపుతారా, లేక ఎక్కువ medical aid కలుగచేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO:— జిల్లా బోర్డులక్రింద వున్న చాలా ఆస్పత్రులకు గవర్నమెంటువారు సబ్సిడీలు ఇస్తున్నారు. కొంచెము హెచ్చుతక్కువగా సబ్సిడీలులేని ఆస్పత్రి మనరాష్ట్రంలో లేదు.

SRI PRAGADA KOTAIAH:— అధ్యక్షా! తాలూకా ఆస్పత్రులు, తాలూకాలో వుండే జనాభాను బట్టి urban areas లో వున్నాయి. provincialize చేసే ఆలోచన ఏమైనా వున్నదా ?

THE HON. SRI K. VENKATA RAO:—Urban areas అని, Rural areas అని ఏమీతేడాలేదు. అయితే మునిసిపాలిటీల ఆధీనంలో వున్నవాటిని provincialize చేసే ఏర్పాటు లేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—గుంటూరు జిల్లాలోని ఆస్పత్రులను provincialize చేసేవిషయంలో సత్తెనపల్లి ఆస్పత్రిని recommend చేశారు. దాని విషయం యేమయిందో చెబుతారా ?

THE HON. SRI K. VENKATA RAO:—అది recommend చేశారని అంటున్నారు. మన గౌరవసభ్యులకు రహస్యంగావున్న కాగితాలు ఎలాతెలిశాయో! ఆ recommendation కాగితాలు ఏ ఆఫీసరు వారికి చూపినారో మనవి చేస్తారా ?

SRI P. SUNDARAYYA;—శ్రీ కళా వెంకటరావుగారే చెప్పారు.

THE HON. SRI K. VENKATA RAO :— సుందరయ్య గారు కూడా అప్పుడు హాజరులో ఉన్నట్లు ఉన్నారు.

SRI K. V. S. PADMANABHA RAJU:—అధ్యక్షా! ఇంకా 36 hospitals provincialize చేయకుండా ఉండిపోయినాయి అని అన్నారు. ప్రతి సంవత్సరం కొన్ని తీసుకొంటామని చెప్పారు. అయితే ఈ సంవత్సరం ఏయే ప్రాంతాలలో ఎన్ని తీసుకుబోతున్నారో చెప్పగలరా ?

THE HON. SRI K. VENKATA RAO :—ఈ సంవత్సరం 14 hospitals తీసుకోవాలని అనుకొంటున్నాము. కాని గోపాలరెడ్డిగారి దయవస్తే అన్నీ రేపే తీసుకొంటాము.

[8th July 1955

Legal Assistance to the Harijans.

33—*58 Q.—SRI S. VEMAYYA: "Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to State—

The number of cases in which the legal assistance was given to the Harijans as against the Caste Hindus for the year ending 1954 ?"

THE HON. SRI G. LATCHANNA:—"One."
ఒకే కేసులో సహాయము చేయబడింది.

SRI S. VEMAYYA:—ఈ legal assistance హరిజనులకు ఇచ్చే విషయంలో రాష్ట్ర మొత్తంగా సంవత్సరానికి ఒక కేసు వచ్చిందంటున్నారు. అలాంటి తగాదాలు గలిగిన కేసులు లేవనా? లేకపోతే అక్కడ ఉన్నటువంటి కలెక్టర్లు recommend చేయలేదని చెప్పి ప్రభుత్వానికి యేమైనా తెలుసునా అని అడుగుతున్నాను ?

THE HON. SRI G. LATCHANNA :—Recommend చేయలేదు అనే సంగతి తెలుసుకోవడమనేది అసందర్భము, అని నా ఉద్దేశ్యము. అసలు recommend చేసిన కేసు ఒకటి. దానికి సహాయం ఇవ్వబడింది.

SRI S. VEMAYYA:—ఎన్నో కేసులు ఉన్నప్పటికీ, కలెక్టరుకు వీటి పన్ను పెట్టుకొన్నప్పటికీ, వారు recommend చేయకుండా lodge చేస్తున్నారు. కనుక కలెక్టర్లకు ప్రత్యేకంగా ఈ విషయంలో ఏదైనా సలహాలు యిచ్చి, యిటువంటి కేసులు వచ్చినప్పుడు తప్పకుండా recommend చేయాలనే ఆదేశాన్ని పంపిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA:—కలెక్టరులకు ఇదివరకే ఆదేశాలున్నాయి, అటువంటి కేసులు recommend చేయువలసిందని. Recommend చేయనిది ఏదైనాఉంటే గౌరవసభ్యులు మా దృష్టికి తెస్తే, పరిశీలించబడుతుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU:— కలెక్టర్లకు యిలాంటి కేసులు గురించి ఎన్ని petitions వచ్చాయో మంత్రిగారు వారివద్దనుండి సంజాయిషీ కోరుతారా?

THE HON SRI G. LATCHANNA:— విషయం లేకుండానే సంజాయిషీ కోరడం సాధ్యపడదని నా ఉద్దేశ్యము.

SRI P. VENKATASUBBAYYA :—హరిజనులకు legal assistance కావలసివచ్చినప్పుడు ఎవరికి అర్జీలు పెట్టుకోవాలి? ఎటువంటి ఫిర్యాదులకు సహాయము యివ్వబడుతుందో సెలవిస్తారా?

8th July 1955]

THE HON. SRI G. LATCHANNA:—ఇప్పుడు కలెక్టర్లు recommend చేయలేదని సభ్యులు చెప్పుతున్నారు. కలెక్టర్లకే అర్జీలు పెట్టుకోవాలి. కలెక్టర్లు అర్హములైన కేసులు recommend చేయవలసి ఉంటుంది.

SRI P. SUNDARAYYA:—శాసనసభ్యులు recommend చేస్తే ప్రభుత్వము వాటికి సహాయం యిస్తుందా?

THE HON. SRI G. LATCHANNA:—శాసనసభ్యుల recommendation ప్రభుత్వానికి చేసినా ఒకటే, ప్రభుత్వ ప్రతినిధి అయిన కలెక్టరుకు చేసినా ఒకటే.

SRI PRAGADA KOTAIAH:—అధ్యక్షా! హరిజనులతో పాటు, ఇతర బీదకులాలవారికికూడ యిలాంటి సౌకర్యము కలుగజేస్తారా?

THE HON. SRI G. LATCHANNA:—ఈ విషయం గురించి High Court కూడా ఒక point raise చేశారు. ఈ విషయం High Court వరకు వెళ్లినందు వలన, ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

SRI MAHAMMAD RAHAMATHULLAH SHAIK:—ఈ రాష్ట్రంలో ఎన్ని క్రిమినల్ కేసులు హరిజనులపైన వచ్చాయి? అటువంటి వాటిపైన ప్రభుత్వము ఎంతవరకు సహకరించిందో, మంత్రిగారు చెప్పుతారా? జిల్లావారీగా ఎన్నెన్ని కేసులు వచ్చాయో, list యేదైనాఉన్నదా?

THE HON. SRI G. LATCHANNA:—ప్రత్యేక ప్రశ్న వేస్తే తప్పకుండా ఆ వివరాలు చెప్పుతాను.

Co-operative Societies in the State.

34 * 38 Q.—SRI S. VEMAYYA: Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(a) the number of Co-operative Societies excluding Fishermen's and Ex-Servicemen's Societies in the State now; and

(b) the number of Harijan Societies out of them?

THE HON. SRI D. SANJIVAYYA:—The particulars as on 30th June 1954 are as follows;

(a) 10,836.

(b) 1,117.

[8th July 1955

SRI S. VEMAYYA:—ఈ సొసైటీలలో ఎన్ని సక్రమంగా పని చేస్తున్నాయి? ఎన్ని సక్రమంగా పనిచేయడంలేదు?

THE HON. SRI D. SANJIVAYYA:—నాకు తెలిసినంతవరకు అన్నీ సక్రమంగానే పనిచేస్తున్నాయని నేను భావిస్తున్నాను, ఏవైనా సక్రమంగా పనిచేయకపోయినట్లైతే నాకు complaints వస్తాయి. అప్పుడు సక్రమంగా పని చేయలేదని చెప్పడానికి అవకాశ ముంటుంది.

SRI V. VISWESWARA RAO:—సొసైటీలు రిజిస్టరు చేయమని హరిజనులవద్దనుంచి ఎన్ని పిటీషన్లు వచ్చాయి? వాటి నన్నింటిని రిజిస్టరు చేయడానికి ఎంతకాలము తీసుకుంటున్నారు? ఎందుకు యింత ఆలస్యం అవుతున్నది? Fishermen సొసైటీలు రిజిస్టరు చేయవలసిందని ఎన్ని పిటిషన్లు వచ్చాయి?

THE HON. SRI D. SANJIVAYYA:—ఆ విషయంలో "The number of co-operative societies excluding fishermen and ex-servicemen societies అని ఉన్నది. అది దీనికి సంబంధించినది కాదు.

Possession of Arrack or Liquor Bottles by the Married Military persons.

35 * 190 Q.—SRI S. VEMAYYA: Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(*a*) whether it is fact that the Government have permitted the Married Military persons in the State to possess arrack or liquor bottles for their consumption; and

(*b*) if so, the reason for the same?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—

(*a*) Married Officers while on duty or while they are residing at a military station during leave are allowed to carry liquor to their residences

8th July 1955]

for personal consumption. This concession does not however extend to the possession or consumption of arrack.

(*b*) This concession is allowed to the Military personnel throughout the Union.

SRI R. B. RAMAKRISHNA RAJU:— Married persons అని చెప్పడానికి యేమి కారణమండీ ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—అది కేంద్ర ప్రభుత్వంవారి సూచనల ప్రకారం చేయబడింది.

SRI S. VEMAYYA :— వారు ఎంతవరకు తీసుకోవచ్చును ? ఇంత quantity అని ఏదైనా పరిమితి ఉన్నదా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—అది officers recommend చేసినదాని ప్రకారం ఉంటుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU :— సరి పోయినంత recommend చేస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ఆ concerned officers ను కనుగొని చెప్పుతాను.

SRI B. SANKARAIAH:—ఈ దేశములో తయారైనది కూడా recommend చేస్తారా ? లేక కేవలం విదేశములదేనా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— ఏదైనా foreign liquor మాత్రమే గాని arrack కాదు.

Amount sanctioned for purchase of manure by ryots.

36 * 187 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Chief Minister be pleased to state the amount of money sanctioned for the purchase of manure to ryots by the Government in the State for 1954 ?

THE HON. SRI B. GOPALA REDDI:—A sum of Rs. 140 lakhs was sanctioned by Government for the year 1954 (actual season being from June to

[8th July 1955

November) for disbursement of loans to ryots under the Intensive Manuring Scheme.

SRI S. VEMAYYA :—ఈ Loans యిచ్చే విషయములో డబ్బు రూపేణా ఎంత యిచ్చారో, లేక ఎరువుల రూపేణా ఎంత యిచ్చారో చెబుతారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—పోయిన సంవత్సరం అంతాగూడా ఎరువుల రూపేణా యిచ్చారు.

SRI B. SANKARAIAH :—ఏ ఏ జిల్లాకు ఎంత యిచ్చారు ? ఆ జిల్లాల్లోనే అంత వుపయోగించబడిందా ? లేక యింకను యేమైనా మిగిలివుందేమో చెబుతారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—పోయిన సంవత్సరం యీ విషయంలో ఆర్డరులు కొంచెము ఆలస్యంగా యిచ్చినందు వల్ల పూర్తి మొత్తం అంతా వినియోగముకాలేదు. యేయే జిల్లాకు యెంతెంత sanction యిచ్చారో ఆ వివరాలన్ని వున్నవి అదంతా చెప్పాలంటే దీర్ఘంగావుంటుంది.

SRI G. RAMI REDDI :—రైతులకు ముఖ్యంగా కావలసింది triple super. దానిని supply చేసే విషయము యింతవరకూ యేమీ ఆలోచించబడలేదు. Triple super దుక్కులతోపాటు వేయవలసివుంది కాబట్టి, అది త్వరలో రైతులకు అందుబాటులో వుండేటట్లు చేయమని వుత్తరువులు పంపుతారా ? అంతేకాకుండా ఎరువుల distribution విషయంలో Agricultural Demonstrator గారు private parties తో లోపాయికారీగా చేరినందువల్ల రైతులకు సరిగా అందక కొంత యిబ్బంది కలుగుతున్నది. కాబట్టి యీ పంపకము, యేదయినా ఒక యేజన్సీ ద్వారా, అంటే ప్రైవేటు వ్యాపారస్థుల ద్వారానె, లేక గవర్నమెంటు ద్వారానో యేర్పాటుచేసి రైతులకు సౌకర్యము కలిగించటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :—గౌరవ సభ్యులు చెప్పేదాన్నిబట్టి యిప్పుడువుండే పద్ధతి సరిగాలేదని అభిప్రాయపడు తున్నట్లు నేను అనుకుంటున్నాను. ఇదంతాగూడా ఆలోచిస్తాము.

SRI P. SUNDARAYYA :—శాసన సభా నాయకులు వివరాలు యివ్వటానికి అవన్నీ చాలా దీర్ఘముగా వుంటవని చెప్పారు. అటువంటి సందర్భములో ఆ వివరాలన్నియు యిక్కడ Table మీద పెట్టటానికి యేమైనా అభ్యంతరము వుంటుందా ?

8th July 1955]

THE HON. SRI B. GOPALA REDDI:— అభ్యంతరము యేమీలేదు. అవసరమైతే పెట్టుతాము.

SRI P. SUNDARAYYA:— తప్పకుండా అవసరమే. పార్లమెంటు సాంప్రదాయములోకూడా ఒక ప్రశ్నకు సమాధానము చెప్పడంలో చాలా దీర్ఘంగావుంటే, అవి చదవడమునకు ఆలస్యము అవుతుంది గనుక అవి Table మీద పెట్టే అరగంట ముందుగా దాని కాపీలు సభ్యులకు అందజేయడము సాంప్రదాయము కాబట్టి దాన్ని అనుసరించి యిక్కడగూడా ఆ విధంగా చేయాలని కోరుచున్నాను.

THE HON. SRI B. GOPALA REDDI:— Original Question కు సమాధానము దీర్ఘంగా వుంటే తప్పకుండా దానిని Table మీద పెట్టివుందురు. దానికి యేలాంటి అభ్యంతరమూలేదు కాని ఇది సప్లిమెంటరి ప్రశ్న కాబట్టి, దానికి జవాబు దీర్ఘంగా. వుంటే పెట్టడానికి వీలుండకపోవచ్చును.

MR. SPEAKER:—A separate question may be put.

SRI L. LAKSHMANA DAS :— ఈ ఎరువుల పంపకము విషయములో, యిప్పుడు ధాన్యాదుల ధరలు తగ్గిపోయినందున ప్రభుత్వం subsidy యేదైనా యివ్వటానికి ప్రయత్నం చేస్తుందా?

THE HON. SRI B. GOPALA REDDI:—ఈ విషయంలో యిప్పుడు నే నేమి చెప్పజాలను.

SRI SESHADRI:— ఎరువులు సప్లయిచేసే విషయములో, కొన్ని ప్రాంతాలలో Ammonium Sulphate ఎక్కువగా వుపయోగము లేకుండా వున్నప్పటికిని బలవంతముగా వాటిని రైతులకు అంటగట్టుతున్నారు. అటువంటి ప్రదేశాలవారికి గానుగపిండి, వగైరాలు సప్లయి చేయడానికి ప్రభుత్వము చర్యతీసుకుంటుందా ?

THE HON. SRI B. GOPALA REDDI:— ఆలోచిస్తాము.

SRI B. SANKARAIAH:—ఇప్పుడు గవర్నమెంటు ఫ్యాక్టరీలలో తయారయ్యే Ammonium Sulphate మాత్రం యిస్తున్నారు. తక్కిన ఎరువులు కొనాలంటే, ఎవరిదగ్గర కొనవలెనన్నా డబ్బు యివ్వాలి, ఆ విధంగా కొనటానికి యిప్పుడు యిది season కాబట్టి, త్వరలో ఆర్డర్లు పంపిస్తారా ?

THE HON. SRI B. GOPALA .REDDI :— ఈ సంవత్సరానికి వీలువుంటుందో లేదో నేను యిప్పుడు చెప్పలేను. ఆ విషయం ఆలోచిస్తాము.

[8th July 1955

SRI V. VISWESWARA RAO:— సకాలంలో అందజేయ లేక పోయినందువల్ల పోయిన సంవత్సరం కొంత డబ్బు మిగిలిపోయిందని మంత్రిగారు చెప్పారు. కాబట్టి ఈ సంవత్సరమైనా సకాలంలో అంద జేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

ఏ జిల్లాలోను గూడా యింతవరకు Ammonium Sulphate, Super Phosphate లేవని రిపోర్టులు యేమైనా గవర్నమెంటుకు వచ్చి నవా ?

THE HON. SRI B. GOPALA REDDI:— మొదటి దానికి ప్రయత్నం తప్పకుండా చేస్తాము. రెండవది అక్కడక్కడ దొరక డం లేదని రిపోర్టులు వచ్చినవి.

SRI PRAGADA KOTAIAH:— పొగాకులాంటి వాణిజ్య పంటలు పండించే రైతులకు అప్పులు యివ్వడము లేదు. అవి యిప్పించే విషయము ప్రభుత్వం పరిశీలిస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI:—ఆలోచిస్తాం.

SRI P. VENKATASUBBAYYA:— మునిసిపాలిటీలలోను, పంచాయితీ బోర్డులలోను వున్న compost pits రైతులకు సరైన ధరలకు దొరకడంలేదు. ప్రభుత్వమే వాటిని కొని, రైతులకు తక్కువ ధరలకు సప్లయి చేయటానికి ప్రయత్నం చేస్తుందా ?

MR. SPEAKER:—A separate question may be put.

SRI M. HARISCHANDRA PRASAD:—అధ్యక్షా, జిల్లా లలో Marketing Federations సరిగా వ్యాపారం చేయకపోయినప్ప టికిని వ్యాపారంచేసే సొసైటీల దగ్గరనుంచి వారికి కమీషను యిప్పిస్తూ వున్నందువల్ల రైతుకు అందుబాటులో లేని ధరగా ఎక్కువయింది. అందువల్ల, ఈ Federations కు యిచ్చే కమీషను తగ్గించి, వ్యాపా రస్తుల నుంచి కొంటె ధర గిట్టుబాటు అవుతుంది. ఈ సంగతి ప్రభుత్వం వారు ఆలోచించి రైతులకు, గిట్టుబాటు అయ్యే ధరకు యిచ్చేటట్లుగా చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI:—అంటే, కో ఆప రేటివ్ సొసైటీలు వద్దనా చెబుతున్నారు ? అది యేదో, ఆలోచిస్తాం. (Laughter).

8th July 1955]

Representation made by the public of Divi Taluk for protection from Communists.

37—* 518 E Q—SRI M. RAJESWARA RAO: Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether any representation was made to him by the public of Divi taluk during his recent visit to Masulipatnam requesting for protection of their lives from the Communists in the area; and

(b) if so, the action taken thereon?

THE HON. SRI N. SANJEEVA REDDI :—(a) Some oral representations were made by some ryots to say that their lives were in danger and that gun licences should be given to them to protect themselves.

(b) The ryots were advised to represent their individual cases to the Collector and District Superintendent of Police who would consider each case on merits.

SRI M. RAJESWARA RAO:— ఈ representation ను పురస్కరించుకొని ప్రభుత్వం దృష్టికి ఏవైనా specific instances తీసుకొని రాబడినవా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—లేదండి.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా, దివి తాలూకా మంగళాపురంలో gun licences వున్న భూస్వాములున్నారు. అందులో కొంతమంది భూస్వాములు, వారి ఏజంట్లు గ్రామములమీదపడి రైతులను తుపాకులతో బెదిరించారని, లాటీలతో కొట్టారని, కొంతమంది హాస్పిటల్‌లో చేర్చబడ్డారని ప్రభుత్వదృష్టికి రిపోర్టులు ఏవైనా వచ్చినవా ?

Mr. SPEAKER:—A separate question may be put.

SRI P. SUNDARAYYA:—వీరు కమ్యూనిస్టులని, ఇది Communist activity అని అన్నారు. కాబట్టి ఇది న్యాయమైన supplementary question గనుక దీనిని permit చేయమని కోరుతున్నాను.

Mr. SPEAKER:—If it is Communist activity, it is quite in order.

SRI P. SUNDARAYYA:—అవును. Communist లు అనే పేరుతో వాళ్ళను చావకొట్టారు. తన్నుకూడా తన్నినారు.

[8th July 1955

THE HON. SRI N. SANJEEVA REDDI:—వాళ్ళను వీళ్లు తన్నినారు, వీళ్ళను వాళ్లు తన్నినారు అని ఎక్కడినుంచో రిపోర్టులు వస్తూనే వుంటాయి. కమ్యూనిస్టు సోదరుడు ఎక్కడనో ఎవరికో దెబ్బలుతగిలాయి అంటున్నారు. ఇటుపక్షమువాళ్ళుగూడా దెబ్బలు తగిలినవాళ్ళు కాళ్ళుచేతులు విరిగినవాళ్ళు హాస్పిటల్సులో ఎంతో మందివున్నారు. కాబట్టి అవన్నియిప్పుడు విచారించి, వాటి విషయములో ఇప్పుడు లెక్కలు తయారుచేయటానికి ఈ ప్రశ్నకు సంబంధములేదని అనుకుంటున్నాను.

SRI G. YELLAMANDA REDDI:— అధ్యక్షా, తుపాకుల లైసెన్సులు అవసరమైనవారు కలెక్టరుకు అర్జీలు పెట్టుకోవలసివుంటుందని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు తుపాకులకు లైసెన్సువున్నవాళ్ళు కాలుస్తామని చెప్పడం, కాల్చడంగూడా జరుగుతున్నది. ఇకనైనా తుపాకుల లైసెన్సులు యివ్వడం అరికట్టటానికి ప్రభుత్వం ప్రయత్నం చేయగలదా ? ఏవైనా కేసులువుంటే, అవి న్యాయముగా విచారించవలెనుగాని, తుపాకులకు లైసెన్సులు యివ్వమని చెప్పడము సబబా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఎవరైనా దుర్మార్గులువుంటే, వారినుండి ప్రాణములు రక్షించుకోడానికి తుపాకులు యివ్వమని చెప్పటము సబబనే, తుపాకులుకావాలని ఎవరైనా కోరితే వారికి ఇవ్వవచ్చునని నమ్మి యివ్వమని చెప్పవచ్చాము. (Laughter.)

SRI PILLALAMARRI VENKATESWARLU:—దుర్మార్గులకు దుర్మార్గపుపనులు చేయటానికి తుపాకులుయివ్వటము గవర్నమెంటువారి policy అని అనుకోవచ్చా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— కొంతమంది పోలీసుస్టేషనులు లూటీలుచేసి తుపాకులు ఎత్తుకొనిపోయినవారు వుంటారు. కాబట్టి, ఎత్తుకుపోలేనివారికి లైసెన్సులు యివ్వవలసి వస్తుంది.

SRI P. SUNDARAYYA:— పోలీసు స్టేషన్లు దోచుకోటానికి కొంతమంది ప్రయత్నముచేస్తే, యిక లైసెన్సులు యిచ్చేది ఎవ్వరికి ? అంటే యీ ప్రభుత్వములో పోలీసులకు తుపాకులు లేవన్నమాట. ఇది నిజమేనా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ప్రాణములు రక్షించుకోవాలంటే, పోలీసులేకాదు. గ్రామములలోని ప్రజలందరు కూడా పోలీసులమీద ఆధారపడకుండా ప్రాణములను రక్షించుకోవాలి.

8th July 1955]

SRI G. YELLAMANDA REDDI:—వాళ్ళ ప్రాణములను రక్షించటానికి ప్రభుత్వానికి చేతకాకపోతే కదా! ప్రభుత్వము Law and order ను maintain చేస్తామని అంటున్నప్పుడు, Law and order maintain చేయడం ప్రభుత్వానికి చేతకాదా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— యే ప్రభుత్వముగూడా యింటింటికీ పోలీసు స్టేషను పెట్టలేదు. ఈ సంగతి యల్లమందారెడ్డిగారికి తెలుసు. అటువంటి సందర్భములో ఎవరికి వారు వ్యక్తిగతంగానే ప్రాణములు రక్షించుకోవల్సి వుంటుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU:—భూస్వాములు ప్రజలందరిని కాల్చటానికి తయారైనప్పుడు భూస్వాములకు తుపాకులిచ్చి ప్రజలను కాల్పించడమా, యీ ప్రభుత్వముయొక్క పాలసీ ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— అది గౌరవ సభ్యుని అభిప్రాయమైతే కావచ్చుగాని, ప్రభుత్వముయొక్క పాలసీ మాత్రం అది కాదు.

SRI B. SANKARAIAH:— ప్రభుత్వము యొక్క పాలసీ non-violence కాదా ? లేకపోతే ఎవరికిపడితేవారికి అడ్డదిడ్డముగా తుపాకులు యివ్వడమా ? ఇందులో ప్రభుత్వముయొక్క పాలసీ యేది ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— Non-violence అంటే, కాళ్ళుచేతులు ముడుచుకొని కూర్చోవడము తిరిగి కొట్టడంగూడా non-violence క్రిందనే వస్తుంది.

SRI V. VISWESWARA RAO:—తుపాకుల లైసెన్సు యివ్వడములో కోరినవారందరికి యిస్తారా, లేక అందులో ఏదైనా discrimination చూపించడముగూడా వుంటుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— కలెక్టరు, డి.యస్.పి. వీరిద్దరు గూడా, ఎవ్వరికైనా తుపాకి లైసెన్సు యిస్తే misuse చేయరు, ఆత్మరక్షణకే వుపయోగిస్తారు, అని విశ్వశిస్తే అటువంటివారికి లైసెన్సు యివ్వవచ్చునని వారు recommend చేస్తే, ప్రభుత్వము తప్పకుండా యిస్తుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU:— Misuse చేసినట్లు రుజువుచేస్తే, అటువంటివారివద్దనుంచి తుపాకులు లాగుకుంటారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—Misuse చేశారనే రుజువుతో ఒక్క వెంకటేశ్వర్లుగారు తృప్తిపడితే చాలదు. అక్కడవున్న కలెక్టరు, డి. యస్. పి. వీరిద్దరుగూడా తృప్తిపడితేనే, అప్పుడు తప్పకుండా తుపాకులు లాగుకుంటారు.

[8th July 1955

SRI PILLALAMARRI VENKATESWARLU :—కలెక్టరు డి. యస్. పి. కాదు. సంజీవరెడ్డిగారిని ఆ ప్రదేశమునకు తీసుకొనివెళ్లి, తుపాకి misuse చేశారు అనేది వారి యెదుటనే విచారణచేయించి రుజువు చేస్తే అప్పుడు తుపాకి లాగుకోటానికి ప్రభుత్వం సిద్ధపడుతుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఎక్కడికిపడితే అక్కడికి వెళ్లటానికి మంత్రికి సాధ్యముకాదు. ప్రతి జిల్లాలోనూ కలెక్టరు, డి. యస్. పి. ఇద్దరూ వుంటారు. అట్లా misuse చేశారని తెలిస్తే, వారు తప్పకుండా విచారణచేస్తారు. విచారణలో రుజువు అయితే, తప్పకుండా తుపాకి లాగుకుంటారు.

MR. SPEAKER :—The question before the House is not the issue of gun-licences. The question is about the activities of certain people in certain areas.

Joint patta holdings.

38* 133 Q— SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

Whether there are proposals with the Government to scrap the system of Joint Patta Holdings in the State now ?

THE HON. SRI K. CHANDRAMOULI :—The answer is in the negative.

ఇంతవరకూ అట్టి ఆలోచన లేదు.

SRI S. VEMAYYA :—జాయింటు పట్టా పద్ధతి ఉన్నందువల్ల తక్కావీ లోన్సు తీసుకోవడంలోగాని, శిస్తు చెల్లించే విధానంలోగాని, రైతులు బాధపడుతున్నారు. కనీసం ప్రభుత్వం ఇప్పుడైనా ఆలోచించి ఈ పద్ధతిని మానుటకు వెంటనే చర్య తీసుకోవడంగాని, జాయింటుపట్టాలు ప్రతిబంధకం కాబట్టి జాయింటు పట్టాలు విడదీయుటకుగాని పూనుకుంటుందా?

THE HON. SRI K. CHANDRAMOULI :—జాయింటు పట్టాలు loans ఇచ్చుటకు ప్రతిబంధకంకావు.

SRI G. YELLAMANDA REDDI :— Takavi loans విషయంగాని, agricultural loans విషయంగాని వచ్చినప్పుడు జాయింటు పట్టాలుండడం ఇబ్బందిగాయుంది. శిస్తు చెల్లించేటప్పుడు ఒక్కరు ఇవ్వక పోయినా, అందరికి నోటీసు ఇచ్చేప్రమాదం ఉన్నది. ఈ విషయమై చాలా రోజులనుంచి ఆందోళన జరుగుతోంది. కాబట్టి ఈవిషయం ప్రభుత్వం ఆలోచించి సరిచేయుటకు ఆలోచిస్తారా?

8th July 1955]

THE HON. SRI K. CHANDRAMOULI:—అవసరం వచ్చినప్పుడు ఆలోచిస్తాం.

SRI S. NARAYANAPPA:—జాయింటు పట్టాల విషయంలో ఇబ్బందిలేకుండా అప్పులు మంజూరు చేస్తామని మంత్రిగారు సెలవు ఇచ్చారు. కాని ఆ విధంగా జరగడం లేదు. జాయింటు పట్టా ఉన్న వారంతా సమాధానపడితేగాని అప్పు ఇవ్వడంలేదు. ముందు దరఖాస్తు పెట్టినా, అప్పు అవసరం లేనప్పుడు మంజూరు అవుతోంది. ఈ ఇబ్బంది తొలగుటకు జాయింటు పట్టాలు విడదీసి individual గా ఒక్కొక్కరిపేర పట్టాలు ఇచ్చుటకు ప్రభుత్వం పూనుకుంటుందా ?

MR. SPEAKER:— The Hon. Member should ask a question and not furnish information.

SRI K. V. S. PADMANABHA RAJU:— అధ్యక్షా ! జాయింటు పట్టాలమీద loans ఇచ్చుటకు అభ్యంతరం లేదని మంత్రిగారు సెలవిచ్చారు. అప్పులు ఇవ్వడానికి జాయింటు పట్టాలు అడ్డు రావడంలేదని చెబుతున్నారు. ఆ విషయం కొంచెం clarify చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:— జాయింటు పట్టాలు ఉన్నచోట loans ఇచ్చుటకే ఈవిషయాన్ని clarify చేశాం.

SRI M. NAGI REDDI:— జాయింటు పట్టా లుండటంవల్ల గ్రామోద్యోగులకు ఎవరిమీద కోపం ఉంటుందో వారి దగ్గరనుంచే శిస్తు అంతా వసూలు చేస్తున్నారు. జమాబందీ టైములో ఈ విషయమై petition లు పెట్టుకుంటే, ఎవరిమీదైనా వసూలు చేయుటకు అధికారం ఉందన్నారు. రశీదులు ఇచ్చేటప్పుడు జాయింటుగా ఉండకుండా విడిగా ఇచ్చుటకు ప్రభుత్వం ఆలోచిస్తోందా ?

THE HON. SRI K. CHANDRAMOULI:— ఇది దీనికి సంబంధించిన ప్రశ్నకాదు. వేరే ప్రశ్న వేయండి.

SRI P. SUNDARAYYA:—అధ్యక్షా ! జాయింటు పట్టాలు రద్దు చేసే సూచనలున్నవా ?

THE HON. SRI K. CHANDRAMOULI:—లేవని చెప్పను.

SRI P. SUNDARAYYA:— ఈ విధమైన ఇబ్బందులున్నవి కాబట్టి joint patta లను రద్దు చేయుటకు ఎప్పుడు పూనుకుంటారు ?

THE HON. SRI K. CHANDRAMOULI:— దానికే సమాధానం చెప్పాను. గౌరవనీయులైన సభ్యులు వినలేదు. అవసరం వచ్చినప్పుడు చేయడానికి ఆలోచిస్తాం.

[8th July 1955

SRI P. SUNDARAYYA :— అధ్యక్షా! మీరు మా హక్కులను గురించి చూడాలి.

MR. SPEAKER:—What ?

SRI P. SUNDARAYYA :— అనుబంధ ప్రశ్నకు సమాధానం చెబుతూ అవసరమైతే ఆలోచిస్తామని మంత్రిగారు అన్నారు. ఎప్పుడు ఆలోచిస్తారని అడిగాము. దానికి వారు సమాధానం చెప్పాలి.

THE HON. SRI K. CHANDRAMOULI :— మీరు అవసరం ఉన్నదని చెబుతున్నారు. అట్టి అవసరం రాలేదని నేననుకొంటున్నాను. నిజంగా అటువంటి ఇబ్బంది ఉన్నప్పుడు, అవసరమైనప్పుడు సరి చేయుటకు సిద్ధంగా యున్నాము.

SRI P. SUNDARAYYA :—ఆర్థికమంత్రిగారు గత శాసనసభలో మాట్లాడుతూ 10 రూపాయలు శిస్తు ఇచ్చేవారిని మినహాయిస్తే భూములను విభజించుకొనుటకు మార్గం ఏర్పడుతుందన్నారు. జాయింటు పట్టాలలో భూమి అంతా ఒకరిపేర ఉండడంవల్ల కష్టాలున్నవన్నారు. కాబట్టి ఏ భూమి ఏ గ్రామంలోయున్నా, అది అంతా ఒకటే పట్టాక్రింద వచ్చుటకు, జాయింటు పట్టా తీసివేసి single పట్టా చేయుటకు ప్రయత్నిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— ఇదివరకె చెప్పాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—మంత్రి గారు అవసరమైనప్పుడని అన్నారు. శాసన సభలో ఇరుపక్షాల నుంచీ ఈ అవసరాలు మంత్రిగారి దృష్టికి తెచ్చిన instances ఎన్నో ఉన్నవి. మంత్రి గారు ఇది అవసరం అని గుర్తించకపోతే జాయింటు పట్టా లుండవలసిన అవసరం ఏమిటో చెబుతారా ?

THE HON. SRI K. CHANDRAMOULI — దీనిని గురించి భూసంస్కరణల కమిటీ వేసిన సంగతి గౌరవనీయులైన సభ్యునికి తెలుసును. దానికి ceiling మొదలైనవి నిర్ణయించవలసిన వ్యవహారం ఉన్నది. అవసరం వచ్చినప్పుడు చేస్తామని మనవి చేస్తున్నాను.

SRI P. SUNDARAYYA :— ఢిల్లీ ప్రభుత్వం ceiling ను గురించి లెక్కలు సేకరించమని ఉత్తరువులు పంపింది. అది ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికికూడా అందింది. జాయింటు పట్టాలు విడదీయడం, ఈ లెక్కల సేకరణకు అడ్డంకాదని ప్రభుత్వానికి తెలియదా ?

THE HON. SRI K. CHANDRAMOULI:— మనం వేసిన కమిటీ report ఇంకా రాలేదు.

8th July 1955]

SRI P. SUNDARAYYA:—ఢిల్లీ ప్రభుత్వం అడిగిన ceiling లెక్కలు ఎట్లా తయారు చేయగల్గుతున్నారు ?

THE HON. SRI K. CHANDRAMOULI:— వేరే ప్రశ్న వెయ్యండి.

SRI D. KONDAYYA CHOWDARY:—ఇదివఱకేజాయింటు పట్టాదార్లు తహశీల్దారు దగ్గరకుపోయి ఒక రూపాయి కడితే జాయింటు పట్టాను విడదీస్తారని, పన్నులుకూడా విడదీస్తారని ప్రభుత్వంవారికి తెలుసునా?

THE HON. SRI K. CHANDRAMOULI:— అటువంటి అవకాశం ఉన్నదండి.

New Sugur Factories in Andhra State.

39 * 110 *Q.*—SRI S. VEMAYYA:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether the Government of India granted licences to start new sugar factories in the Andhra State ; and

(b) if so, the places selected for the installation of the factories ?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) Yes, Sir. Three licences have been granted for three new sugar factories one just prior to partition and two after partition.

(b) The following are the places selected for the three factories mentioned in the answer to clause (a).

1. Lakshmipuram in Krishna district.

2. A suitable place in Kaikalur taluk in Krishna district.

3. A suitable place in Repalli taluk of Guntur district.

SRI S. VEMAYYA:—ముగ్గురికి licence లు ఇచ్చారన్నారు. ఆ ముగ్గురుఎవరో సెలవిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO:— నా దగ్గర list లేదు.

[8th July 1955

SRI L. LAKSHMANA DAS :—అధ్యక్షా! క్రొత్తగా sugar factory లు స్థాపించేటప్పుడు private వ్యక్తులుగాక ప్రభుత్వమే స్థాపించేటట్లు ప్రయత్నం చేసారా ?

THE HON. SRI K. VENKATA RAO :— గౌరవ సభ్యులు పంచదార మిల్లులు ప్రభుత్వమే స్థాపించాలంటు న్నారు. ప్రభుత్వానికి డబ్బులేదనే విషయం, మూడు సంవత్సరా లుగా సభ్యులైనందువల్ల, వారికి తెలుసును. క్రొత్తగా ఆదాయం ఏదైనా వచ్చే సందర్భంలో ప్రభుత్వమే నిర్వహిస్తుంది. భవిష్యత్తు నాకు తెలియదు. కాని ప్రస్తుతం వాటిని నిర్వహించుటకు ప్రభుత్వా నికి శక్తిలేదని సభవారికి మనవిచేస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ఏ ఏ కంపెనీలకు ఇచ్చారో list లేదా ? ఎన్ని application లు వచ్చాయి ? పేర్లు జ్ఞాపకం తెచ్చుకుని యే కంపెనీకి ఇచ్చారో, యే procedure ను follow అయినారో చెప్పగలరా ?

THE HON. SRI K. VENKATA RAO :—మన రాష్ట్రంలో 9 దరఖాస్తులున్నాయి. ఎవరైతే మూడులక్షల రూపాయలు ముందు deposit చేసి సహకార పద్ధతిమీద Co-operative Sugar Factory పెట్టుకోడానికి సిద్ధంగాఉన్నారో, వారి societyని register చేయమని హుకుం పంపినాము. హిందుపూరు, చిత్తూరు, పాలకొల్లు, చోడవరంలో నాలుగు factory లు register చేయుడానికి సిద్ధంగా ఉన్నవి.

SRI P. SUNDARAYYA :— మంత్రిగారు list దగ్గరలేదన్నారు. పోనీ వారి జ్ఞాపకశక్తినుంచి చెప్పగలరా ?

THE HON. SRI K. VENKATA RAO :—నాకు జ్ఞాపకం ఉన్నంతవఱకూ లక్ష్మీపురంలో, చల్లపల్లిరాజాగారు వగైరాలు, స్థాపించ నున్నారు. మిగిలిన రెండు కంపెనీల పేర్లు జ్ఞాపకంలేవు.

SRI M. NAGI REDDI :—Sugar factory పెట్టుటకు ప్రభుత్వం దగ్గర డబ్బు లేదన్నారు. కేంద్రప్రభుత్వం grant ఇస్తుందంటున్నారు. మొత్తంగా స్వంతదార్లే పెట్టుటకువచ్చినదరఖాస్తు లేవో తెలియచేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO:—మూడు factory లకు ప్రభుత్వ సహాయం యేమీలేదు. మిగతా నాలుగు factory లకూ సభ్యులు చెప్పిన పద్ధతులమీద సహాయం ఇవ్వబడుతుంది. స్థానికంగా 10, 12 లక్షలు share capital వసూలుచేస్తే, ఢిల్లీ ప్రభుత్వం అంతసొమ్ము అప్పు ఇస్తుంది. 30 లక్షలు లేక 35 లక్షలు యింకాలోపం ఉంటుంది. కాబట్టి ఈ సొమ్ము Industrial Finance Corporation చేత అప్పు ఇప్పిస్తాను.

8th July 1955]

SRI P. RAJAGOPALA NAIDU :— మంత్రిగారు తిరుపతి వచ్చినప్పుడు చిత్తూరు M.L.A. లు ప్రజలు ఆ జిల్లాలో ఒక మిల్లు ఏర్పాటుచేయించ విజ్ఞప్తి చేసుకున్నారు. రెకమండు చేసేముందు మూడు లక్షల వసూలు చెయ్యాలనే నిబంధనను రద్దుచెయ్యవలెనని కోరినారు. మంత్రి గారు హామీఇచ్చారు. ఆ విషయం యేమిచేసినారు ?

THE HON. SRI K. VENKATA RAO :—చిత్తూరుకు రెకమండు చేస్తామని, డబ్బు వసూలు చెయ్యవలసినపని చెప్పాను. వాగ్దానము ఇచ్చినవారు ఎవరూకూడా 1 రూపాయి అయినా వసూలుచెయ్యలేదు. ఇది చాలా విచారకరమైన పరిస్థితి.

SRI G. YELLAMANDA REDDI :—నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలూకాలో sugar ఫ్యాక్టరీ పెట్టాలని, రైతులు సగముడబ్బు ఇస్తారని ప్లానింగుబోర్డు సమావేశములో తీర్మానముచేసినారు. దానివిషయమై యేమి చర్య తీసుకున్నారు ?

THE HON. SRI K. VENKATA RAO :— ఇంతవరకు ఆ తీర్మానం మాకు చేరలేదు. ఇప్పుడైనాచేరితే సహాయము చెయ్యడానికి ఎట్టి అభ్యంతరములేదు. గౌరవనీయులైన సభ్యులు ఈ విషయములో శ్రద్ధ వహించడం అవసరం.

SRI D. KONDAIAH CHOWDARY :— నెల్లూరు జిల్లాలో రెండవ పంచవర్ష ప్రణాళికక్రింద పంచదార ఫ్యాక్టరీ యేర్పాటు చేయిస్తారని అనుకున్నాము. నెల్లూరు జిల్లాకు అటువంటి అవకాశం కలుగజేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—ఈ రాష్ట్రానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో యేడు sugar ఫ్యాక్టరీలు ఇస్తామని ఢిల్లీనుండి సూచన వచ్చింది. కాబట్టి ఆ షరతులప్రకారం ఎవరు ముందు డబ్బు వసూలుచేస్తే వారికే రెకమండు చేస్తాము. ఎప్పుడు కూడా వెనుకఉన్నవారు వెనకే, బహుశః తృతీయ పంచవర్షప్రణాళిక వరకు, అట్లే ఉండవలసివస్తుంది.

SRI P. NARASIMHAPPA RAO :— మా శ్రీకాకుళం జిల్లా డబ్బులేని జిల్లా. అక్కడ చెరుకుపంట ఎక్కువగావుంది. మా జిల్లాలో sugar ఫ్యాక్టరీ లేనందువల్ల దూరప్రదేశమైన ఒరిస్సాలోఉన్న రాయగడకు చెరుకు తీసుకువెళ్ళవలసి వస్తున్నది. కాబట్టి శ్రీకాకుళంజిల్లా పాలకొండలో sugar ఫ్యాక్టరీ పెట్టే ఉద్దేశము ఉన్నదా ?

THE HON. SRI K. VENKATA RAO :— గవర్నమెంటువారు ఎక్కడాకూడా పెట్టరు. అనంతపురం జిల్లాలోకూడా పెట్టరు. పాల

కొండవారు డబ్బు వసూలుచేస్తాము అన్నారు. కాని ఇంతవరకు ఎవరు 0-1-0 అయినా వసూలు చెయ్యలేదు. వెనుక వున్నవారికి వెనకే, వారికి రాదు.

SRI P. NARASIMHAPPA RAO:— మంత్రిగారికి డబ్బు లేదని మనవి చేసుకున్నాము. కాబట్టి సెంట్రలు గవర్నమెంటువద్దనుండి డబ్బు తీసుకొనివచ్చి ఫ్యాక్టరీ కట్టవలెనని మనవి చేస్తున్నాను.

THE HON. SRI K. VENKATA RAO:—తిరిగి మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా, అనంతపురం జిల్లాకన్న వెనుకబడిన ప్రాంతముకాదు. అక్కడ 19 ఇంచీలవర్షం పడితే శ్రీకాకుళంలో 32 ఇంచీల వర్షం పడుతుంది. అప్పారావుగారిని చూసినవారెవరూ వెనుకబడిన ప్రాంతమువారనుకోరు.

SRI B. APPA RAO:—చోడవరంలో పంచదార ఫ్యాక్టరి పెట్టుకుంటామని ఎవరైనా అప్లికేషను పెట్టుకున్నారా ?

